# తెలుగుదేశంలో వర్గ పోరు

**ఖమ్మం, మార్చి 8(మనం న్యూస్) :** జిల్లా తెలుగుదేశంలో వర్గ పోరు బహిర్గతమైంది. ఇప్పటికే అంతంతమాత్రంగా ఉన్న పార్టీ తాజాగా నేతలు తీరుతో మరింత అబాసుపాలయింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బుధవారం ఖమ్మం నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యక్రమం రసాభాసైంది. పార్టీ మహిళా మాజీ జిల్లా అధ్యక్షురాలు రజనీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేశారు. మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర నాయకురాలు కాట్రగడ్డ ప్రసన్న హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు ను పిలవక పోవడంతో తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు నల్లమల్ల రంజిత్ నిర్వాహకులతో వాదు లాటకు దిగారు. ఈ నేపద్యంలో ప్రసన్న , రంజిత్ వర్గాల మధ్య మాటలు యుద్ధం కొనసాగింది. ప్రసన్న వెళ్లే కారు కింద రంజిత్ తలకాయ పెట్టి తన నిరసన వ్యక్తం చేశాడు. ఎంతసేపటికి వివాదం సద్దుమణగకపోవడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి రంజిత్ సహా పలువురు కార్యకర్తలను అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ అంశం జిల్లా తెలుగుదేశంలో వర్గ పోరును బయటపెట్టింది.



మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
గురువారం । 09 । మార్చి । 2023 । పేజీలు : 8


# మహిళల సాధికారత కోసం అనేక పథకాలు




– మహిళల అభివృద్ధితోనే
దేశ ప్రగతి, పురోగతి
– అన్ని రంగాల్లో పురుషుడి కంటే
ధీటుగా రాణిస్తున్న మహిళలు
– రాష్ట్ర రవాణాశాఖ మంత్రి
పువ్వాడ అజయ్‌కుమార్




**ఖమ్మం, మార్చి 8 (మనం బ్యూరో) :** మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని, మహిళా దినోత్సవ కానుకగా రాష్ట్రంలో ఆరోగ్య మహిళ పథకాన్ని ప్రవేశపెట్టారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం శ్రీభక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల అభివృద్ధితోనే దేశ ప్రగతి, పురోగతి జరుగుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషుడి కంటే ధీటుగా రాణిస్తున్నారని అన్నారు. మహిళల రక్షణకు ప్రత్యేకంగా షీ టీములను ఏర్పాటుచేసింది మన రాష్ట్రమేనని ఆయన తెలిపారు. శాంతిభద్రతలలో మహిళలకు పెద్దపీట వేశామన్నారు. కేసీఆర్ కిట్ మంచి పథకమన్నారు. ఆడపిల్ల తల్లిదండ్రులకు భారం కాకూడదని కళ్యాణలక్ష్మి/ శాదిముబారక్ పథకం ప్రవేశపెట్టి అమలుచేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య మహిళ పథకంలో భాగంగా ప్రతి మంగళవారం మహిళల కోసం ప్రత్యేక క్లినిక్ పిహెచ్ సి, బస్తీ దవాఖానాల్లో ఏర్పాటువుంటుందని ఆయన అన్నారు. తల్లిదండ్రులు మగ పిల్లల భావన మార్చాలని, ఆడపిల్లలను సమానంగా చూడాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలను విడుదల చేస్తూ ఒక గొప్ప కానుక ఇచ్చిందని ఆయన అన్నారు. ఇప్పటిదాకా గత ప్రభుత్వాలు స్వయం సహాయక సంఘాలకు 10 ఏండ్లలో 21 వేల 978 కోట్లు రుణాలు ఇస్తే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు 8 ఏండ్లల్లో రాష్ట్రంలోని వివిధ బ్యాంకుల ద్వారా 66 వేల 624 కోట్ల రూపాయలను మహిళా సంఘాలకు రుణాలుగా ఇప్పించడం జరిగిందని మంత్రి వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ప్రభుత్వం ఇప్పటివరకు వడ్డీలేని రుణాలుగా అర్హత కలిగిన 3 లక్షల 85 వేల 82 సంఘాలకు 2 వేల 561 కోట్ల 77 లక్షలు విడుదల చేసింది. దీని ద్వారా 46 లక్షల 20 వేల 984 సంఘ సభ్యులకు లాభం చేకూరిందన్నారు. కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ, మహిళలను గౌరవించే సంస్కృతి, సాంప్రదాయం మన దేశానిదన్నారు. మహిళల పాత్ర లేనిదే సమాజం ముందుకు సాగదన్నారు. అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారన్నారు. వడ్డీ లేని ఋణాలతో మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎడగాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, కళ్యాణాలక్ష్మి, శాదిముబారక్ పథకంతో వరకట్న వేధింపుల, బాల్య వివాహాలు అరికట్టగలిగామన్నారు. రాష్ట్రంలో ఉన్న స్వయం సహాయక సంఘాలు దేశానికే ఆదర్శమన్నారు. వడ్డీ లేని రుణాల క్రింద స్వయం సహాయక సంఘాలకు రూ. 40.82 కోట్లు, మెప్మా సంఘాలకు రూ. 24.26 కోట్లు, జిల్లా సమైఖ్యలకు రూ. 102 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణం అందించినట్లు తెలిపారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తో అన్ని విభాగాల్లో మహిళలు వచ్చారని, ఇది మంచి పరిపాలన కు సంస్కరణ 2లో...

# చిట్ట చివరి ఆయకట్టుకు సాగు నీరు అందేలా పటిష్ట చర్యలు చేపట్టాలి

– రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



**ఖమ్మం, మార్చి 8 (మనం బ్యూరో) :** నీటిపారుదల శాఖ అధికారులు చిట్ట చివరి ఆయకట్టుకు సాగు నీరు అందేలా పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బుధవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో నీటిపారుదల, వ్యవసాయ, విద్యుత్ శాఖల అధికారులతో యాసంగి (రబీ) సీజన్ లో సాగునీటి సరఫరాపై జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశాన్ని మంత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నుండి పాలేరు రిజర్వాయర్ లోకి ఇప్పటికి 19 టీఎంసీ ల నీరు వచ్చినట్లు తెలిపారు. గత యాసంగిలో 1.72 లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా, అది ప్రస్తుతం 2.25 లక్షల పైచిలుకుకు పెరిగింది. ప్రస్తుత యాసంగికి సాగునీటి సరఫరాకి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేయాలన్నారు. నాగార్జున సాగర్ లో తగినంత నీరు ఉందని, అవసరం మేరకు నీటి సరఫరా ఉంటుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. హెడ్ ఎండ్ లో ఉన్న రైతులు, చివరి ఆయకట్టు రైతుకు నీరు చేరేలా సహకారం అందించాలన్నారు. నీటిపారుదల అధికారులకు ఈ విషయమై సహకరించాలని, ఈ దిశగా రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. నీటిపారుదల, వ్యవసాయ, విద్యుత్ శాఖల మధ్య సమన్వయం ఉండాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, వారి వారి పరిధిలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ, చురుకుగా ఉండాలని, ఏ సమస్య ఎదురైనా పరిష్కరించే 2లో...




# మహిళలకు రూ. 10 కోట్ల 50 లక్షల రుణాలు

## చెక్కులను అందజేసిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

**మణుగూరు, మార్చి 8 (మనం న్యూస్) :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ పేదరిక నిర్మూల సంస్థ మెప్మా మహిళలకు బ్యాంకు లింకేజీ లేకుండా వడ్డీ లేని రుణాలు 10 కోట్ల 50 లక్షల రూపాయల చెక్కు రుణాలను అందజేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు, మహిళలు వంటింటికే పరిమితం చేసిన 2లో...

# సమాజంలో అనితరసాధ్యమైన పాత్ర పోషిస్తున్న మహిళలు

## – పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్




**ఖమ్మం, మార్చి 8 (మనం బ్యూరో)** : ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేస్తూ...అనితరసాధ్యమైన పాత్ర పోషిస్తున్న మహిళలకు సమాజంలో గొప్ప స్థానం వుందని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్ బి కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసిన మహిళ పోలీస్ అధికారులు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. అభివృద్ధి, నిర్ణయాలలో ఆదర్శవంతగా కీర్తించబడే స్త్రీమూర్తి...ఉజ్వల భవిష్యత్ కు పునాది వేస్తున్నారని తెలిపారు. పోలీస్ రిక్రూట్మెంట్ లో భాగంగా మహిళలకు 33% రిజర్వేషన్ తెలంగాణ ప్రభుత్వం కల్పించిందని అన్ని రంగాలలో మరింత రాణించాలని, నేటి పోటి ప్రపంచంలో పురుషులకు దీటుగా ప్రతికూల పరిస్థితులను అధికమించి అన్ని రకాల వ్యవస్థలను నడిపే శక్తిగా...మహిళలు రాణిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం పరిస్థితుల్లో చాలా మార్పులు వచ్చాయని, మహిళలను తక్కువ చేసే దోరణి మారిందని అన్నారు. కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ ప్రదర్శించిన నాటిక ఎంతగానో ఆకట్టుకుంది.మహిళలకు సంబంధించిన కేసులలో నిందితులకు చట్టప్రకారం శిక్ష పడేలా పోక్సో, నిర్భయ చట్టాలను జిల్లాలో పకడ్బందిగా అమలవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థినులు తమ భద్రత కోసం డయల్ 100, షీ టీమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ డిపార్ట్మెంట్ లో వివిధ విభాగాలలో పనిచేస్తున్న పలువురు మహిళలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, కృష్ణ ప్రసాద్ మెమరీ స్కూల్ చైర్ పర్సన్ హృదయ మీనన్, ఏసీపీలు గణేష్, రెహమాన్, ప్రసన్న కుమార్, రవి ఏఓ అక్తరూనీసా బేగం, సిఐలు అంజలి, సర్వయ్య, సురేష్, షీ టీమ్ ఎస్ ఉమా పాల్గొన్నారు.




# అన్ని రంగాలలో రాణించే సత్తా మహిళలకు ఉంది

## – ప్రముఖ గైనకాలజిస్ట్ వైద్యులు రమాదేవి, రెహనా బేగం
## – అవకాశాలను అందిపుచ్చుకోవాలి
## – గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి



**ఖమ్మం, మార్చి 8 (మనం న్యూస్)** : అన్ని రంగాలలో రాణించే సత్తా మహిళలకు ఉందని, చిన్న చిన్న అనారోగ్య సమస్యలకు తలొగ్గకుండా నచ్చిన రంగంలో విజయం సాధించేంతవరకు పట్టు వదలొద్దని ప్రముఖ గైనకాలజిస్ట్ వైద్యులు డాక్టర్ రమాదేవి, డాక్టర్ రెహనా బేగం అన్నారు. బుధవారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన ప్రపంచ మహిళా దినోత్సవం వేడుకలలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆ కళాశాల ప్రిన్సిపాల్ బోయిన ఝాన్సీరాణి మాట్లాడుతూ... మహిళలు ఎందులోనూ తక్కువ కాదని, ప్రతి రంగంలో రాణించే సత్తా ఉందని, వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థినులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. దాంతోపాటు మహిళా సాధికారతకు కృషిచేయాలని అన్నారు. ముందుగా ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 'ధీర' జన విజ్ఞాన వేదిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థినులకు శాస్త్రీయతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అతియాబేగం, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినులు, జన విజ్ఞాన వేదిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ జలాలు నిరంతరాయంగా సరఫరా చేయాలి

## సోమవరం మైనర్ ఆయకట్టు పరిధిలో ఎండిపోతున్న పంటలను కాపాడాలి

## – జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్‌కు రైతులు వినతి



**కొణిజర్ల, మార్చి 8 (మనం న్యూస్):** ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో మొక్కజొన్న వరి పంటలు ఎండిపోకుండా ఉండాలంటే వారా బంధి ఎత్తివేసి సాగర్ జలాలు నిరంతరాయంగా సరఫరా చేయాలని, బిబిసి సోమవరం మైనర్ ఆయకట్టు పరిధిలో చిన్న మునగాల రెవెన్యూ లో ఎండిపోతున్న పంటలను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు బుధవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు సోమవరం మైనర్ ఆయకట్టు లో 100 ఎకరాల్లో మొక్కజొన్న పంట దారుణంగా ఎండిపోతుంది అని ఒక్కరోజు ఆలస్యంగా నీరు అందిన ఉపయోగం లేదు అని ఇప్పటికే కొందరు రైతులు మొక్కజొన్న వరి పంటలను పశువులు మేపుతున్నారని వివరించారు, వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని వెంటనే చివరి ఆయకట్టు కు సాగు నీరు అందించాలి కోరారు స్పందించిన జిల్లా కలెక్టర్ గౌతమ్ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు పంటలు ఎండిపోకుండా చివరి ఆయకట్టు కు సాగు నీరు సరఫరా చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు జిల్లా నాయకులు చెరకు మల్లి కుటుంబరావు తాతా నాగేశ్వరరావు, తాతా నగేష్, చింతనిప్పు నరిసింహారావు, సంసోన్,అజయ్,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రూ. 10 కోట్ల

(మొదటి పేజీ తరువాయి)

గత పాలకులు ప్రస్తుత సీఎం కేసీఆర్ నేతృత్వంలో అన్ని రంగాలలో మహిళలు పురుషులతోపాటు సమానంగా రాణించడం జరుగుతుంది అన్నారు, సీఎం కేసీఆర్ మహిళల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు, ఆడబిడ్డ పెళ్లికి సహాయం పుట్టిన బిడ్డ నుండి ఇంటికి చేర్చే వరకు దేశంలో మహిళలకు ఎక్కడలేని విధంగా తెలంగాణలో పథకాలు అమలవుతున్నాయని ఆయన అన్నారు, మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదు నేల మీద నుండి అంతరిక్షంలోకి వెళ్లే దాకా మహిళలదే ఆధిపత్యం నడుస్తుంది అని ఆయన అన్నారు, ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శమని ఆయన అన్నారు, రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు, అభివృద్ధిలో సంక్షేమంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు, ప్రభుత్వం చేసే ప్రతి సంక్షేమ ఫలం ప్రజలకు సమృద్ధిగా అందుతున్నాయని అన్నారు, పేదింటి ఆడపడుచులు పెళ్లిళ్లకు లక్ష 116 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది అని ఆయన గుర్తు చేశారు, విద్యా ఉపాధి ఉద్యోగ రాజకీయ రంగాలలో మహిళలకు పెద్ద బిడ్డ వేసిన ఘనత సీఎం కేసీఆర్ గారిదేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోశం నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల సాధికారత కోసం..

(మొదటి పేజీ తరువాయి)

అని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, మనం ఇంత సంతోషంగా ఉన్నామంటే ఆ భూమాత వల్ల, కుటుంబాలు సంతోషంగా ఉన్నాయంటే కన్న తల్లి వల్లేనని అన్నారు. తల్లుల కృషి వల్లే ఉన్నతస్థానానికి చేరుకుంటామని ఆయన తెలిపారు. ఇంటింటికి నల్లా తో మహిళల కష్టాలు శాశ్వతంగా తొలగాయన్నారు. ఆడపిల్ల అంటే సమస్యగా భావించేవారని కళ్యాణాలక్ష్మి, షాది ముబారక్ పథకంతో, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు పెన్షన్ తో తలెత్తుకొని బ్రతుకుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కులను అందజేశారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు, పలు రంగాల్లో విశిష్ట సేవలందించిన పలువురు మహిళలకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్వేత, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, మహిళా జిల్లా అధికారులు, రఘునాథపాలెం జెడ్పిటిసి ప్రియాంక, నగర కార్పొరేటర్లు, వివిధ శాఖ అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళలు ఉన్నారు.

# చిట్ట చివరి ఆయకట్టుకు సాగు నీరు

(మొదటి పేజీ తరువాయి)

విధంగా సిద్ధంగా ఉండాలన్నారు. ప్రస్తుత యాసంగికి అవసరమైన తడి సరిగ్గా జరగట్లేదని, రైతుల నుండి ఆందోళనలు వస్తున్నట్లు తెలిపారు. సిఇ క్షేత్ర పరిధిలో చివరి ఆయకట్టు వరకు పర్యటించి, సమస్యలు అవగతం చేసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన అన్నారు. పాలేరుకు వచ్చిన నీరు దామాషా ప్రకారం సత్తుపల్లి చివరి ఆయకట్టుకు అందేలా చూడాలన్నారు. చివరి ఆయకట్టుకు నీరందించే బాధ్యతను ఇఇ వెంకటేశ్వర రావు (9705877963) కి అప్పగించినట్లు మంత్రి తెలిపారు. సమావేశంలో జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ, అధికారుల మధ్య సమన్వయ లోపం వల్ల నీరు సమృద్ధిగా ఉన్న రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మొత్తం ఆయకట్టును కాపాడాలన్నారు. రైతులు ప్రభుత్వం మీద నమ్మకంతో పంటలు వేశారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. పంపిణీ లోపాన్ని సరిదిద్దే చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, యూనిట్ అధికారిగా సిఇ కి బాధ్యత ఉందన్నారు. సిఇ జిల్లాను సమన్వయం చేయాలన్నారు. ఇంజనీర్లు కాల్వల వెంబడి పర్యటించి, తనిఖీలు చేస్తూ, రైతులు ఆందోళన చేస్తే, విషయాన్ని అవగాహన చేయాలని, నీరు ఎప్పుడు వస్తుంది, ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేయాలని, ఎఇ, డిఇ స్థాయినుండే బాధ్యతగా ఉండాలని ఆయన తెలిపారు. ఎక్కువ రోజులు ఆయకట్టును తడిపితే అయ్యే నష్టం గురించి వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ రెండు నెలలు అప్రమత్తంగా ఉండాలని, రైతులను సంప్రదించి, ఎక్కడ సమస్య ఉంటే అక్కడే పరిష్కరించాలని అన్నారు. లష్కర్ల కొరత ఉన్నందున, విఆర్ఏ లను విధులందు ఏర్పాటుచేస్తామని ఆయన తెలిపారు. చివరి ఆయకట్టు రైతులకు నష్టం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, నీటిపారుదల శాఖలో పెద్ద సంఖ్యలో సిబ్బంది ఉన్నట్లు, శాఖలో సమన్వయ లోపం తలెత్తకుండా చూడాలన్నారు. పాలేరు రిజర్వాయర్ నుండి చివరి ఆయకట్టుకు నీరు అందే క్రమంలో తరుగును ముందే తీసి, మిగతా నీటిని పంపిణీ చేయాలన్నారు. రైతులు ఎంతో వ్యయ ప్రయాసాలకోర్చి సాగు చేస్తారని, పంటకు నీరు రాకపోతే నష్టపోతారని, సైన్టిఫిక్ గా నీటిని కేటాయించాలని ఆయన తెలిపారు. సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, నీటి కేటాయింపుల్లో నాగార్జున సాగర్ ఒప్పంద రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. నాగార్జున సాగర్ నుండి వచ్చిన నీటిలో పై ప్రాంతాలకు ఎన్ని టీఎంసీ లు, చివరి ఆయకట్టు ప్రాంతాలకు ఎన్ని టీఎంసీలు వాడారో తెలుపాలన్నారు. రెండవ పంట కొరకు కేవలం 8 టీఎంసీల నీరు మాత్రమే చివరి ఆయకట్టుకు ఇచ్చినట్లు తెలిపారు. వారాబంది దామాషా ప్రకారం చేపట్టడం లేదని ఆయన అన్నారు. నాగార్జున సాగర్ లో 519 అడుగుల నీరు ఉన్నప్పుడే నీటికి ఇబ్బందులు రాలేదని, ఇప్పుడు 557 అడుగులు ఉండగా సాగునీటికి ఇబ్బందులు ఎందుకని అన్నారు. వారాబంది అన్ని ప్రాంతాలకు దామాషా ప్రకారం పంచాలన్నారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ ఛైర్మన్ రాయల శేషగిరిరావు, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర రావు, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శంకర్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, నీటిపారుదల, విద్యుత్ శాఖల ఇంజనీర్లు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతి కోసం కృషి చేద్దాం

**– సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య**

**– అన్ని రంగాలలో సేవలందించిన మహిళలకు ఘనసన్మానం**



**సత్తుపల్లి టౌన్, మార్చి 8 (మనం న్యూస్):** మన సంస్కృతీ సాంప్రదాయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచాయని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వయం సహాయక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు రకాల స్టాళ్లను పరిశీలించారు. చిరు ధాన్యాలతో సత్తుపల్లి మునిసిపాలిటీ కి రూ.100కోట్లతో అభివృద్ధి అనే అంశంతో రూపోదించిన చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, మహిళల సాధికారత కొరకు ఎన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి మహిళలు పూలాభిషేకం చేసి ధన్యవాదాలు చేసారు. అనంతరం జరిగిన సభలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఎలా వచ్చింది, అందుకు న్యూయార్క్ నగరంలో చేపట్టిన ఉద్యమం, మహిళల హక్కుల కోసం పోరాడిన తీరును వివరించారు.సభ అనంతరం సత్తుపల్లి పట్టణ, మండల పరిధిలోని ప్రభుత్వ శాఖలలో విశేష సేవలందిస్తున్న మహిళలతో మునిసిపల్ కమీషనర్, కౌన్సిలర్లు, మండల ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.– స్త్రీ నిధి సంఘంలో రుణం పొంది ప్రమాదవశాత్తు మృతిచెందిన వల్లెపు స్వాతి కి రూ.2లక్షలు, షేక్ హుస్సేన్ బీ కి రూ.60వేలు విలువైన చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. స్వయం సహాయక సంఘాలకు మంజూరైన వడ్డీలేని రుణాల రూ.4.67కోట్ల విలువైన చెక్కులను అందించారు.

# నేటి నుండి హాథ్‌సే హాథ్ జోడో అభియాన్ యాత్ర

**– కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్**



**కారేపల్లి, మార్చి 8 (మనం న్యూస్) :** రాహుల్ గాంధీ విజయవంతంగా చేపట్టిన భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రను జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్ అన్నారు. బుధవారం కారేపల్లిలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్ ఠాక్రే ఆదేశాల మేరకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సిఎల్పీ నేత భట్టి విక్రమార్కల ఆధ్వర్యంలో ఈనెల 9 వతేదీ నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాత్ర జరుగనుందన్నారు. సింగరేణి మండలంలో బూత్‌ల వారీగా యాత్ర ప్రారంభమై మండలంలోని అన్ని గ్రామాలకు చేరుకుంటుందన్నారు. ఈయత్రలో బిఆర్ఎస్, బీజేపి ప్రజావ్యతిరేక విధానాలు ప్రజలకు అర్ధమైయ్యే విధంగా చెప్పటం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని వర్గాలకు చెందిన పార్టీ శ్రేణులు ఆయా గ్రామాలలో యాత్రను విజయంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఒక్కో బ్లాక్‌లో ఒక నెల రోజుల పాటు యాత్ర కొనసాగుతుందన్నారు. ప్రతి గ్రామంలో ఉదయాన్నే కాంగ్రెస్ జెండాను ఎగురవేసి యాత్ర ప్రారంభించాలన్నారు. ప్రతి గ్రామంలో సమావేశం నిర్వహించాలని, గడప గడపకు ప్రచారం నిర్వహిస్తూ భారత్ జోడో యాత్ర ప్రధాన సందేశం, రాహుల్ గాంధీ లేఖను అందచేయాలన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆ దిశగా ప్రతి ఒక్కకాంగ్రెస్ కార్యకర్తల శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు.

# దానధర్మ ట్రస్ట్ సేవలు మరింత విస్తరించాలి

**– ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**



**మణుగూరు, మార్చి 8 (మనం న్యూస్) :** దానధర్మ ట్రస్ట్ నిర్వాకురాలు గంట రాధా సేవలు మరింత విస్తరించాలని మణుగూరు పట్టణ పుర ప్రముఖులు కొనియాడారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని అన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు లైన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ పిల్లారి శెట్టి హరిబాబు కంజు చంద్రమోహన్ కుడితిపూడి వెంకటేశ్వరరావు గంట రమేష్ సర్పంచ్ బట్ట సత్యనారాయణ ప్రముఖ లాయరు కందిమల్ల నరసింహారావు డాక్టర్ శశిధర్ పూజారి చందు దామల్ల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ద్వారా గంటా రాధా సేవలు మరువలేని అన్నారు గోదావరి వరద సమయంలో ప్రమాదాన్ని సైతం లెక్కచేయకుండా ఆహారాన్ని పంచిన మహిళ అన్నారు కులాలు మతాలకతీతంగా సామూహిక వివాహాలు నిర్వహించిన మహిళ ఘంటారాదని ప్రశంసించారు దానధర్మ ట్రస్ట్ నిర్వహణలో ముందుండే శ్రామిక మహిళలు ఘంటా రజిని జెట్టి సరోజిని సొంత పూరి మంగా గంట మంజుల గంట సంధ్య శ్యామల నర్సమ్మ లక్ష్మి హైమావతి రమాదేవి తదితరులు ఘనంగా సన్మానించారు అనంతరం దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పట్టణ ప్రముఖులు మహిళలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థలంలో ఆలయ నిర్మాణానికి యత్నం

**– స్థలాన్ని సందర్శించిన ఎంఈవో**



**కారేపల్లి రూరల్, మార్చి 8 (మనం న్యూస్) :** మూసివేసిన పాఠశాల స్థలంలో ఆలయ నిర్మాణం చేపడుతుండటంతో సమాచారం అందుకున్న ఎంఈవో బుధవారం స్థలాన్ని సందర్శించారు. మండల పరిధిలోని గాదెపాడు గ్రామ పంచాయతీలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో గ్రామస్థులు ఆలయాన్ని నిర్మాణంచపట్టేందుకు యత్నించగా మండల విద్యాశాఖాధికారి జయరాజు సందర్శించి గ్రామస్థులతో మాట్లాడారు. పాఠశాల అవరణలో ఆలయ నిర్మాణం చేపట్టడం తగదని, జిల్లా కలెక్టరు అనుమతి తీసుకున్న తరువాతనే పనులు చేపట్టాలని గ్రామ స్థులకు, స్థానిక సర్పంచ కేళోత్ స్వప్న సూర్య కుమార్‌లకు తెలిపారు. అనుమత వచ్చే వరకు ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం, ప్రేమ్‌సాగర్, సిఆర్‌పి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమ దోపిడీకి, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి

**– మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు**



**భద్రాచలం, మార్చి 8 (మనం న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా భద్రాచలం పట్టణంలో స్థానిక సిపిఐ కార్యాలయం నందు మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు పడిసిరి పూలమ్మ అధ్యక్షత నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా సమాఖ్య డివిజన్ కార్యదర్శి మువ్వ రామలక్ష్మి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని మహిళలపై ప్రభుత్వాల చిన్న చూపు మాని చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పించాలని శ్రమ దోపిడీకి వివక్షతకు వ్యతిరేకంగా మహిళలోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళా న్యాయవాది దాట్ల సంధ్య మాట్లాడారు. మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని మహిళలు హర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు డేగల వెంకటమ్మ. కట్ట అమ్మాజీ .బైరు వరలక్ష్మి. సుశీలమ్మ. కాపుల ఉషారాణి. ఇమ్మంది భవాని. సరోజినీ .రమాదేవి. పుష్ప .చంద్రకళ .రమణమ్మ. మంజుల .సావిత్రి . సునీత తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ బండకు పూలమాలవేసి నిరసన



**భద్రాచలం, మార్చి 8 (మనం న్యూస్) :** భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యు .సీపీఐ భద్రాచలం పట్టణ సమితి ఆధ్వర్యంలో గ్యాస్ ధర పెంపు నిరసిస్తూ గ్యాస్ బండకు పూలమాలవేసి నిరసన వ్యక్తం చేశారు.. దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్యాస్ ధరలను పెంచి ,సామాన్య మధ్యతరగతి కుటుంబాలపై పెనుబారం మోగుతున్నారని ,నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికీ అన్ని రేట్లు పెంచుకుంటూ పోతూ అన్ని రకాలుగా ప్రజలను మభ్యపెడుతూ పాలన చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య డివిజన్ కార్యదర్శి మువ్వా రామలక్ష్మి. సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్. పట్టణ నాయకులు బల్ల సాయికుమార్. లంకపల్లి విశ్వనాథ్ .శ్రీరాములు మహిళా సమాఖ్య నాయకులు కట్ట అమ్మాజీ. కారం రమణమ్మ .కాపుల ఉషారాణి. సుశీల. వెంకటమ్మ. పుష్ప .భవాని. సావిత్రి .వరలక్ష్మి .రమణమ్మ. అంజలి .సరోజిని .తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

**– బిఆర్ఎస్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు**



**కారేపల్లి, మార్చి 8 (మనం న్యూస్) :**కారేపల్లిలోని బిఆర్ఎస్ మండల కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ సతీమణి రాంబాయమ్మ, కుమార్తెలు జయశ్రీ, ఝాన్సీలు హాజరైయ్యారు. మండల పార్టీ అధ్యక్షుడు పెద్దబోయి ఉమాశంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కారేపల్లిలో అనుకోకుండా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడం, వాటికి తాము హాజరు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మండల బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు బాణోత్ పద్మావతి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళను గౌరవించి వారి ఔన్నత్యాన్ని కాపాడాలన్నారు. అనంతరం మండలంలోని వివిధ శాఖల అధికారులకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్‌రావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్‌రావు, డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, మర్సకట్ల రోశయ్య, సర్పంచ్ గుగులోత్ పద్మామంగ్యా, ఎంపిటిసి ధారావత్ పాండ్యా నాయక్, నాయకులు ఆంగోత్ మత్రు, తొగరు శ్రీను ఆదెర్ల రామారావు, జాలా సాంబ, చీకుర్తి రవీందర్, బిఆర్ఎస్ మహిళా నాయకులు పప్పుల నిర్మల, తోటకూరి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# పోతమ్మతల్లి తిరుణాల మహోత్సవంలో తుమ్మల



**దమ్మపేట, మార్చి 8 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం, మొద్దులగూడెం గ్రామంలో శ్రీ ఏకులపోతమ్మ తల్లి తిరణాల మహోత్సవంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారి వెంట జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు ,మండల అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరావు ,మండల కార్యదర్శి దొడ్డా రమేష్,నాయకులు దొడ్డా ప్రసాద్ ,కాసిని నాగప్రసాద్ ఎర్ర వసంతం వున్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**మణుగూరు, మార్చి 8(మనం న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏరియా సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో బుధవారం నాడు ఇల్లందు క్లబ్ లో జరిగిన వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్థిక సాధికారికత సాధించే దిశగా ప్రోత్సాహలను అందిపుచ్చుకోలని కోరారు .ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ మాట్లాడుతూ మంచి సమాజాన్ని నిర్మించడంలో కూడా స్త్రీ పాత్ర మరువలేనిదని ఆమె కొనియాడారు. లేడీస్ క్లబ్ సభ్యులు సేవా మహిళలు చక్కని సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు వారిని కొనియాడారు, కార్యక్రమంలో భాగంగా సింగరేణి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఈజీ స్వరూప రాణిని, మణుగూరు మున్సిపాలిటి పారిశుద్ధ్య కార్మికురాలు సిహెచ్ కనకమ్మను శాలువా పుష్పగుచ్ఛం జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో డిజియం(పర్సనల్) యస్.రమేష్ , టిబిజికేయస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, సేవా సెక్రటరీ షాకిర , ఇల్లందు లేడీస్ క్లబ్ సెక్రటరీ డి అనిత లలిత్ కుమార్, డి వై (ఎస్ ఈ) (సివిల్) రాజేంద్ర ప్రసాద్, లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా సభ్యులు, సింగరేణి ఉద్యోగుల మహిళలు,సన్మాన గ్రహీత ఈ జి యస్ స్వరూప రాణి,హెడ్ మిస్ట్రెస్,సింగరేణి హై స్కూల్, సి హెచ్ కనకమ్మ ,స్వీపర్,మునిసిపాలిటీ,మణుగూరు, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, వీ రామేశ్వర రావు, పి బి అవినాష్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, మాజీ సేవా కో ఆర్డినేటర్ ఎండీ యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు..



**వంద పడకల ఆస్పత్రిలో ...**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా స్థానిక వంద పడకల ఆస్పత్రిలో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ వైద్యులు డాక్టర్. భవాని, నర్సింగ్ సూపరిండెంట్ ఎ.దేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కేకు కటుచేసి సీట్లు పంపిణీ చేసి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నర్సింగ్ సూపరిండెంట్ ఎ.దేవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సుధాకర్, వైద్యులు నరేష్, ఆనందరావు, వీర శేఖర్, విశ్వ నిఖిల్, సునీల్ మంజీకర్, మహిళా వైద్యులు కృష్ణ శ్రీ, శిరీష, అర్చన, స్వాతి, అనిత, సూపర్వైజర్లు సిద్దెల తిరుమలరావు, వెంకట్ లతో పాటు మహిళా ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మికి ఘన సన్మానం..

**దుమ్ముగూడెం, మార్చి 8 (మనం న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు దుమ్ముగూడెం మండలం పర్ణశాల పంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మినీ ఘనంగా సన్మానించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పిలక వెంకటరమణరెడ్డి.ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి పిలక వెంకట రమణరెడ్డి మాట్లాడుతూ రాజకీయ అనుభవం లేకపోయినా అనూహ్యంగా రాజకీయాల్లోకి ప్రవేశించి సర్పంచ్ గా గెలిచి , కరోనా మహమ్మారి వంటి ప్రాణాంతకమైన వ్యాధి సమయంలో మరియు గోదావరి వరదలు వల్ల పర్ణశాలలో అపార నష్టం కలిగి ప్రజలు అల్లాడుతున్న సమయంలో మనోధైర్యం కోల్పోకుండా వానను వరదను లెక్కచేయకుండా తన యొక్క స్థాయికి మించి ప్రజలకు అండగా నిలిచి, కరోనా వరదలు సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు అండగా నిలిచిన మహిళా తెల్లం వరలక్ష్మి.అంతేకాకుండా ప్రతిపక్షంలో ఉండి ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడంలో తెల్లం వరలక్ష్మి ముందంజలో ఉంటుం దుమ్ముగూడెం మండలంలో ప్రశ్నించే గొంతుకు గా నిలుస్తుంది. అనేకమంది యువతకు ఆదర్శంగా నిలుస్తు , రాజకీయమంటే సేవ అనే విధంగా రాజకీయం చేస్తున్న వరలక్ష్మినీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా



సన్మానించడం సంతోషకరమైన విషయం అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెల్లం వరలక్ష్మి మాట్లాడుతూ నా సేవలను గుర్తించి సన్మానించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిలక వెంకటరమణారెడ్డికి ధన్యవాదములు. ప్రతి ఒక్కరూ మహిళల పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండాలని, మహిళలపై దాడులను అరికట్టాలంటే చట్టాలను ఇంకా కట్టిన తరం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఖాదర్ బాబు, పంచాయతీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేటితరం నారీ శక్తులు మహిళా ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

**దుమ్ముగూడెం, మార్చి 8 (మనం న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని మండల కేంద్రం లక్ష్మీనగరంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులకు, మహిళా సంఘం నాయకులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు అన్నె సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఈరోజు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. మగవారికి ఎక్కడా తీసిపోకుండా పోటీపడి అన్నిరంగాలలో ముందంజలో ఉన్నారన్నారు. మన ప్రజాప్రతినిధులు వారి బాధ్యతలను ఇబ్బందులను, ఆటంకాలను అధిగమించి నిర్వహిస్తున్నార న్నారన్నారు. వారిని ఈవిధంగా సత్కరించుకోవటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ రేసు లక్ష్మి, జడ్పిటిసి తెల్లం సీతమ్మ, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు మద్దుకురి సంకీర్తి, పూసం సావిత్రి, ఎంపిటిసీ తునికి సీత, సర్పంచ్లు సోడే జ్యోతి,కారం జయ,



జుంజురి లక్ష్మి, సొంది నాగమణి, నూపా సుమిత్ర,కల్లూరి రజినీలకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి కణితి రాముడు, అధికార ప్రతినిది జానిపాషా, ఉపాధ్యక్షులు తునికి కామేష్, సొసైటీ డైరెక్టర్ బొల్లి వెంకట్రావు, నాయకులు దామెర్ల శ్రీనివాసరావు, కొత్తూరి సీతారామారావు, జుంజురి జయసింహ, శ్రీకాంత్, శేఖర్, మల్లేష్,కెల్లా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవం

**దమ్మపేట, మార్చి 8 (మనం న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని దమ్మపేట జాతీయ మహిళా సమాఖ్య దమ్మపేట మండల సమితి ఆధ్వర్యంలో పువ్వాడ మోడల్ కాలనీలో విప్లవ నగరలో ఘనంగా నిర్వహించి నారు ఈ సందర్భంగా మహిళా సమాఖ్య కార్యదర్శి జానీ బేగం బుల్లెమ్మ మాట్లాడుతూ మహిళా సమైక్య జాతీయ దినోత్సవం జరుపుకున్నారు కానీ కేంద్ర ప్రభుత్వానికి గాని రాష్ట్ర ప్రభుత్వాలకి గాని మహిళలపై చిత్త శుద్ధి లేదని మహిళలు అన్ని రంగాల్లో ఈరోజు ఉన్నా కానీ మహిళలను అణగ తొక్కాలని మహిళలను మగవాడి బానిసగా విలాసవంతమైన వస్తువుగా చూస్తున్నారే తప్ప వాళ్లకి ఉన్న హక్కులను ఈ ప్రభుత్వాలు గానీ ఈ పాలకులు గాని ఎప్పుడూ అమలు చేస్తారని వారన్నారు అలాగే మహిళలు ఈరోజున సాహసవంతులైన ఉద్యోగాల్లో రాణిస్తున్నారని కానీ ఏదో ఒక చోట మహిళలపై అగస్యాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ విఫలమైందని సట్టా సభల్లో అన్ని రంగాల్లో మహిళలకు 50% హక్కు కల్పించాలని మహిళల తోడ్పాటు ఇవ్వాలని అప్పుడే దేశం బాగుపడుద్దని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జాన్ బి నక్క నాగమణి సత్యవతి మాణిక్యమ్మ కృష్ణవేణి లక్ష్మి సరోజిని శాంతి తదితరులు పాల్గొన్నారు.



# హార్వెస్ట్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**ఖమ్మం, మార్చి 8 (మనం న్యూస్) :** నగరంలోని హార్వెస్ట్ పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ ప్రశాంత లక్ష్మి, క్వెస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ, కరస్పాండెంట్ పి. రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డిలు పాల్గొని బెలూన్లు ఎగురవేసి, కేక్ కట్ చేసి ఉపాధ్యాయినీలు, విద్యార్థినీల నడుమ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ ప్రశాంత లక్ష్మి మాట్లాడుతూ నేటి నాగరిక సమాజంలో ఇంకా పురుషాధిక్యత కొనసాగుతూనే ఉందని, ఆడపిల్లను పురిటిలోనే వదులుకునే వారు ఇంకా మనం వార్తల్లో వింటూనే ఉన్నామన్నారు. ఆడపిల్ల పుట్టిన తర్వాత కూడా వివక్ష కొనసాగుతూనే ఉందన్నారు. ఆడామగ ఇద్దరికీ విద్యతో పాటు సమాన అవకాశాలు కల్పించినప్పుడే కుటుంబాలు, సమాజం అభివృద్ధి పథంలో కొనసాగుతుందన్నారు. అనంతరం పాఠశాల మైదానంలో విద్యార్థినులచే నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు.




# మహిళలపైన అత్యాచారాలకు పాల్పడుతున్న వ్యక్తులపైన కఠిన చర్యలు తీసుకోవాలి

## ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సరియం రాజమ్మ

**దుమ్ముగూడెం, మార్చి 8 (మనం న్యూస్):** ములకపాడు సెంటర్లో యలమంచి సీతా రామయ్య భవనంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐద్వా, సిఐటియు, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సరియం రాజమ్మ , సిఐటియు మండల కన్వీనర్ కోర్స చిలకమ్మ, పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మి మాట్లాడుతూ, మన భారతదేశంలో రోజుకి వందలాది మహిళల పైన అత్యాచారాలకు పాల్పడుతున్న వారి పైన కఠినమైన చర్యలు తీసుకొనడం కోసం చట్టాలు తీసుకొని రావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మీడియం జయ ,సోయం పార్వతి, కల్లూరి దేవి, పెసా కమిటీ చైర్మన్ వాగే రాజేశ్వరి, పోడియం వెంకటరమణ వార్డు మెంబర్, నరసమ్మ ,భాగ్య ,సోయం నాగమణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు ఇనుగుర్తి రాజేశ్వరి, నాగమ్మ, సుశీల ,జ్యోతి సీత, ఇంకా పాల్గొన్నారు.



# ఏరియా వైద్యశాలలో పండ్లు పంపిణీ

**భద్రాచలం, మార్చి 8 (మనం న్యూస్) :** ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యం లో ఏరియా ఆస్పత్రి లో బాలింతలకు, గర్భవతులకు పండ్లు , బ్రెడ్లు రూ. 10000 వేలు విలువ చేసేవి పంచడమైనది. ఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ అధ్యక్షులు వీసం వసంత రావు, హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ, రోటరీ కార్యదర్శి రమేష్, ట్రైనర్ జి.నాగేశ్వరరావు, కోశాధికారి విద్యా సాగర్, ఇంకా రోటరీ బాధ్యులు అజీమ్, శ్రీ చలపతి, శ్రీ రఫి,శ్రీ బందు నరసింహారావు, పాష వరలక్ష్మి, భారతి హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళా సంఘాలకు రూ. 12 కోట్ల వడ్డీలేని రుణాలు

## – జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 8 (మనం ప్రతినిధి) :** మహిళల ఆర్థికాభివృద్ధికి వడ్డీలేని రుణాలు ఎంతో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. బుధవారం కొత్తగూడెం క్లబ్బులో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 22 మండలాల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల మహిళా స్వయం సహాయక సంఘాలకు 2018–19లో 10545 , అలాగే 2019–20లో 11417 మహిళా సంఘాలకు వడ్డీ లేని 14.96 కోట్లు రుణాలు అందచేసినట్లు చెప్పారు . అనంతరం కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు , మెప్మా మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు . జిల్లాలోని నాలుగు మున్సిపాల్టీలలోని మెప్మా మహిళా సంఘాలకు 12 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలను అందచేసినట్లు చెప్పారు . ఈ నిధులతో మహిళలు వ్యాపారాలు నిర్వహించి మరో 100 మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని చెప్పారు . మున్సిపాల్టీలు పరిశుభ్రతలో స్వచ్ఛ సిబ్బంది సేవలను అభినందించారు . పట్టణాలు ఇంత పరిశుభ్రంగా ఉంటున్నాయంటే స్వచ్ఛ సిబ్బంది నిరంతర శ్రమేనని చెప్పారు . గత మూడు సంవత్సరాల నుండి పట్టణాల అభివృద్ధికి అందరి సహాయ , సహాకారాలతో పనిచేస్తూ చక్కటి ప్రగతిని సాధిస్తున్నామని చెప్పారు . కౌన్సిలర్లు , స్వచ్ఛ సిబ్బంది , మున్సిపల్ సిబ్బంది ప్రతి ఒక్కరు ఎంతో బాగా పనిచేస్తున్నారని అభినందించారు . మీ నిరంతర సేవల వల్లే నేడు పట్టణాలు పరిశుభ్రతను సాధించాయని వారి సేవలను కొనియాడారు . ప్రగతి అనేది నిరంతర ప్రక్రియ అని ఎక్కడా ఆగిపోకుండా ఉత్సాహంగా పని చేస్తున్నారని చెప్పారు . మన పనిని మనం సక్రమంగా చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నామని చెప్పారు . కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు మాట్లాడుతూ మహిళలు సాధికారిత సాధిస్తున్నారని చాలా సంతోషమని చెప్పారు . మహిళలు అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం వడ్డీలేనిరుణాలను అందచేస్తున్నదని , సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు . మహిళలు ఎవరిపై ఆధారపడకుండా అభివృద్ధి సాధించాలని చెప్పారు . మహిళా సంఘాలు రుణాలతో యూనిట్లు ఏర్పాటు చేసి పురుషులకు ఆదర్శంగా నిలవాలని చెప్పారు . కొత్తగూడెం మున్సిపాల్టీ అభివృద్ధికి 115 కోట్లు , పాల్వంచ మున్సిపాల్టీ అభివృద్ధికి 100 కోట్లు ప్రభుత్వం కేటాయించినట్లు చెప్పారు . మంచినీటి సమస్య పరిష్కారానికి కావాల్సిన 130 కోట్ల నిధులు మంజూరుకు కృషి చేస్తానని చెప్పారు . కొత్తగూడెం మున్సిపార్టీ అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తున్నదని చెప్పారు . కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో 36 వార్డులుంటే 20 మంది మహిళలే ఉన్నారని , ప్రభుత్వం మహిళలకు అన్ని అవకాశాలను కల్పిస్తున్నట్లు చెప్పారు . అందరం సమైఖ్యతో పని చేసి కొత్తగూడెం మున్సిపాల్టీని మరింత అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాల్టీగా తయారు చేయాలని చెప్పారు . మున్సిపల్ సిబ్బంది సేవలను ఆయన అభినందించారు . అనంతరం కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేశారు . ఈ సందర్భంగా స్వచ్ఛ కార్మికులను , మున్సిపల్ కౌన్సిలర్లు , కో ఆప్షన్ సభ్యులను ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ ఛైర్మన్ కాపు సీతాలక్ష్మి , డిఆర్డిఓ మధుసూదన్ రాజు , మున్సిపల్ కమిషనర్ రఘు , కౌన్సిలర్లు , మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .



# మొక్కవోని ధైర్య సాహసాలకు రూపం స్త్రీ

## – త్రివేణి డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి

**ఖమ్మం టౌన్, మార్చి 8 (మనం న్యూస్) :** స్థానిక ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయని పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు.ఓర్పులో –నేర్పులో వారికి వారే సాటి అని,తమ పాఠశాలలో అత్యధిక శాతం మహిళా మణులు బోధన సిబ్బందిగా పనిచేయడం చాలా సంతోషంగా ఉందని,... పేరుపేరునా అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, జననం నుండి మరణం వరకు శ్రీ యొక్క పాత్రను, ఆమె త్యాగాలను,... సమాజంలో స్త్రీ యొక్క విలువను, కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీమతి అంజలి గారు ( ట్రాఫిక్ సిఐ కం షీ టీం) పాల్గొని..కేక్ కట్ చేసి శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాజంలో ఆటంకాలను ఎలా అధిగమించాలో, విజయం సాధించే దిశలో ఎదురయ్యే ఒత్తిడి లను మానసికంగా ఎలా ఎదుర్కోవాలో, ఎవరికి వారే మానసిక ధైర్యాన్ని, స్థైర్యాన్ని ఎలా నింపుకోవాలో, అలాగే ఈ వయసులో వారు నిర్ణయించుకోవాల్సిన భవిష్యత్తు గమ్యాలను చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. అలాగేపాఠశాల పూర్వ విద్యార్థిని కుమారి డాక్టర్ సౌజన్య , ముఖ్యఅతిథితో కలిసి వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయునులకు రకరకాల ఆటపాటలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి పాఠశాల అధిపతి వై వెంకటేశ్వరరావు , సిఆర్ఓ మురళి కృష్ణ , ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ , వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవి , అకడమిక్ ఇంచార్జ్ ముస్తఫా , ఐఐటీ ఇంచార్జ్ అశోక్ , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ , ట్రాన్స్పోర్ట్ ఇన్చార్జి సందీప్ , పలువురు విద్యార్థినులు, ఉపాధ్యాయినిల బృందం పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పోరేట్ స్థాయి వైద్య సేవలు

- కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు
- 6 కోట్ల రూపాయల వ్యయంతో మామోగ్రామ్ ,అల్ట్రాసౌండ్ అండ్ సిటి స్కాన్ , ఎక్సరే , వీడియో కోల్పోస్కోపి ఏర్పాటు
- కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన వైద్య సేవలు



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 8 (మనం ప్రతినిధి) :** ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పోరేట్ స్థాయి వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు తెలిపారు . బుధవారం కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రిలో 6 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన మామోగ్రామ్ , అల్ట్రాసౌండ్ అండ్ సిటి స్కాన్ , ఎక్సరే , వీడియో కోల్పోస్కోపి అండ్ సెక్స్ సంబంధిత వ్యాధి నిర్ధారణ పరికరాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ తో కలిసి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని మనిషి ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం ఎంతో సంతోషంగా ఉంటుందని చెప్పారు . జిల్లాలో ఇప్పటికే వైద్య , నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు . ఈ ఆధునాతన పరికరాలు జిల్లా ప్రజలకు కార్పోరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు . సిటి స్కానింగ్ సేవలకు ప్రైవేటుకు వెళ్లడం వలన ఎన్నో వ్యయ ప్రయాసలకు గురికావండతో పాటు నిరుపేదలకు తలకు మించిన భారం అయ్యేదని , నేడు ప్రభుత్వ ఆసుపత్రిలో అంతటి ఖరీదైన వైద్య సేవలు ఉచితంగా అందచేయనున్నట్లు చెప్పారు . త్వరలో యంఆస్ఐ స్కానింగ్ పరికరాన్ని కూడా కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు . ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్య సేవలు నిర్వహణకు ఆధునాతన యంత్రాలు ఏర్పాటు చేయడంతో మన ప్రాంత ప్రజలకు మేలైన , నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు . గతంలో అత్యవసర పరీక్షలకు వరంగల్ , హైదరాబాదు వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని , నేటితో ఆ సమస్య మనకు తీరిపోయినట్లు చెప్పారు . ఆధునాతన పరికరాలు ఏర్పాటు ద్వారా ఆధునికి వైద్య సేవలు జిల్లా ప్రజలకు అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు . మోమోగ్రామ్ ఏర్పాటు ద్వారా మహిళలకు స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని , కాన్సర్ వంటి ప్రమాద వ్యాధులను ముందుగానే గుర్తించి వైద్య సేవలు అందించేందుకు వీలవుతున్నట్లు చెప్పారు . స్క్రీనింగ్లో గుర్తించిన క్యాన్సర్ వంటి వ్యాధులకు తీవ్రతను బట్టి హైదరాబాదులో వైద్య సేవలు అందించనున్నట్లు చెప్పారు . గత సంవత్సరం తిప్పనపల్లి వద్ద ప్రమాదం జరిగినపుడు ప్రభుత్వ ఆసుపత్రిలో సిటి స్కాన్ అందుబాటులో లేకపోవడం వల్ల ప్రైవేట్ ఆసుపత్రికి పరీక్షలకు పంపాల్సి వచ్చిందని ఆనాడే ప్రభుత్వ ఆసుపత్రిలో సిటిస్కాన్ సేవలు ఉచితంగా అందించాలన్న ఆలోచన వచ్చినట్లు చెప్పారు . నేటి నుండి జిల్లాలో మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు నిర్వహణకు మహిళా ఆరోగ్య కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు . ప్రతి మంగళవారం ఆయా ఆరోగ్య కేంద్రాల్లో మహిళలకు ప్రత్యేక వైద్యసేవలు అందిస్తామని చెప్పారు . ఈ కేంద్రాల్లో 8 రకాలైన ప్రత్యే వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు నిర్వహణ తదుపరి ఆన్లైన్ ఆధారంగా ప్రధాన ఆసుపత్రికి వ్యాధి వివరాలు వస్తాయని , ఇక్కడ పరీక్షలు నిర్వహించి వైద్యసేవలు అందించనున్నట్లు చెప్పారు . మహిళలకు వైద్య సేవలు అందించడానికి ఆధునాతన పరికరాలు అందుబాటులోకి రావడం చాలా సంతోషమని చెప్పారు . మహిళా ఆరోగ్య కేంద్రాల సేవల సమాచారాన్ని మారుమూల గ్రామాల ప్రజల వరకు చేర్చి వైద్య సేవలు వినియోగించుకునే విధంగా చూడాలని చెప్పారు . గతంలో ఏర్పాటు చేసుకున్న టి హబ్ ద్వారా 50 కు పైగా డయాగ్నస్టిక్స్ సేవలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు . గుండాల , కరకగూడెం వంటి మారుమూల ప్రాంతాల నుండి ప్రతిరోజు శాంపిల్స్ వస్తున్నాయని చెప్పారు . మొదటి దశలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున మహిళా ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నామని , విడతలు వారిగా మరికొన్ని కేంద్రాల్లో సేవలు అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు . మహిళా ఆరోగ్య కేంద్రాల్లో మహిళ వైద్య సిబ్బందే అందుబాటులో ఉంటారు కాబట్టి మహిళలు నిర్భయంగా తమకు వచ్చిన ఆరోగ్య సమస్యను పరీక్షించుకోవాలని చెప్పారు . మహిళా దినోత్సవం రోజున మహిళల ఆరోగ్య పరిరక్షణకు అవసరమయ్యే ఆధునాతన పరికరాల యంత్రాలను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు . అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సిబ్బందిని ఆయన శాలువాతో ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతామహాలక్ష్మి , వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణరావు , పర్యవేక్షకులు డాక్టర్ కుమారస్వామి , జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష , ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు , ఉప వైద్యాధికారి డాక్టర్ సుకృత , తహసిల్దార్ శర్మ , కౌన్సిలర్లు , రుక్మాందర్ బండారి , సత్యబామ తదితరులు పాల్గొన్నారు .

# వివక్షత లేని సమాజాన్ని నిర్మిద్దాం

**– జిల్లా కలెక్టర్ అనుదీప్**
**– మహిళా దినోత్సవం సందర్భంగా పలువురికి సన్మానం**

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 8 (మనం ప్రతినిధి) :** వివక్షత లేని సమాజాన్ని నిర్మించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు . అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తగూడెం క్లబ్బులో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని చెప్పారు . సమాజంలో మహిళలపై జరిగే అఘాయిత్యాలను పౌరులుగా ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని చెప్పారు . వ్యతిరేకించకపోతే నేరమవుతుందని చెప్పారు . సమాజంలో ఎంతో పురోగతి సాధించామని , అతివలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని ఇది చాలా సుభపరిణామమని చెప్పారు . మన జిల్లాకు చెందిన త్రిష అండర్ 19 క్రికెట్ పోటీల్లో పాల్గొని మన దేశానికి కప్ తీసుకురావడంతో ప్రధాన భూమిక పోషించారని ఆయన గుర్తు చేశారు . వంట గదికే పరిమితమైన మహిళలు నేడు ఆ స్థాయిని దాటి అన్ని రంగాలలో విశేషంగా రాణిస్తున్నారని చెప్పారు . ఏ కార్యక్రమం విజయవంతం కావాలన్న మహిళలు నేడు ముందుండి నడిపిస్తున్నారని వారి సేవలను కొనియాడారు . ప్రభుత్వ , ప్రైవేటు , రాజకీయ రంగాలలో నేడు మహిళలు బాధ్యతాయుతమైన విధులు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు . చిన్నా , పెద్దా అనే తేడా లేకుండా



ఎక్కడా వివక్షతను ప్రోత్సహించకుండా సమన్వయం సాధించాలని ఆయన పేర్కొన్నారు . చదువులో కూడా ఎంతో ముందంజలో ఉంటున్నారని చెప్పారు . గతంలో ఆడపిల్ల పుడితే బాధ పడేవారని నేడు ఆ స్థాయి నుండి ఇంటికి మహాలక్ష్మి ఆడపిల్ల కావాలని కోరుకుంటున్నారని తెలిపారు .

**మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట : ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు**

కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు మాట్లాడుతూ, మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు . అభివృద్ధి విషయంలో మహిళల తోడ్పాటు ఎంతో ఉందని చెప్పారు . ఉద్యోగ పరంగా , రాజకీయంగా , ఆర్థికంగా మహిళలు ఎంతో పురోభివృద్ధిని సాధిస్తున్నారని చెప్పారు . మహిళ లేకపోతే సమాజమే లేదని ఆయన స్పష్టం చేశారు . ఆడపిల్లలు వద్దనే స్థాయి నుండి ఆడపిల్లలే కావాలనే స్థాయికి సమాజం వచ్చిందని చెప్పారు . నేడు మహిళలు రాజకీయాల్లో సైతం ప్రదాన పాత్రను పోషిస్తున్నారని అభినందిస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం వివిధ రంగాలలో విశేష ప్రతిభ కనబరిచిన మహిళలను శాలువా , మెమెంటోలతో ఘనంగా సత్కరించారు . అంతకు ముందు మహిళా శిశు సంక్షేమ అధికారి శ్రీమతి లెనినా మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కాపు సీతాలక్ష్మి , మహిళా శిశు సంక్షేమ అధికారిజడ్పీ సిఈఓ విద్యాలత , డిఆర్డిఓ మధుసూదన్ రాజు , జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష , ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి , ఉపాధి కల్పన అధికారి విజేత , ఆర్డీఓ స్వర్ణలత , కౌన్సిలర్లు , ధర్మరాజు , సత్యభామ సుజాతనగర్ జడ్పిటిసి బిందు చౌహాన్ , లక్ష్మీదేవిపల్లి యంపిటిసి కొల్లు పద్మ పాల్గొన్నారు .

## స్త్రీలకు గౌరవంతోనే సమాజ పురోగతి

**– ఆర్టీసీ సహాయ మేనేజర్ విజయశ్రీ**



**సత్తుపల్లి టౌన్, మార్చి 8 (మనం న్యూస్):** స్త్రీలు గౌరవించబడిన చోట దేవతలు పూజలు అందుకుంటారని సత్తుపల్లి ఆర్టీసీ సహాయ మేనేజర్ విజయశ్రీ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా స్వీట్లు అందజేసి శాలువా, బొకే పుష్పగుచ్చంతో సత్కరించారు.ఈ సందర్భంగా విజయశ్రీ మాట్లాడుతూ.... అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చిందన్నారు. అమ్మను పూజించడం ,భార్యను ప్రేమించడం, సోదరుని దీవించడం, మహిళలను గౌరవించడం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా టీచర్లు, విద్యార్థినులకు ఆటల పోటీలు నిర్వహించారు.విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ..... పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణించటం అభినందనీయం అన్నారు.

## మహిళల అభ్యున్నతి కోసం కృషి చేద్దాం

**– ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**



**పెనుబల్లి, మార్చి 8 (మనం న్యూస్):** పెనుబల్లి మండల ఎంపీడీఓ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యం లో ప్రభుత్వ డాక్టర్లు ప్రజా ప్రతినిధులు ఎంపిటిసి లు సర్పంచులు గ్రామ పంచాయితీ కార్యదర్స్ లాకు అంగన్వాడీ టీచర్లు సూపరవైజర్ లకు ఆశ వర్కర్లు పారిశుధ్య కార్మికులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపిపి అలాఖ్య ఎంపీడీఓ మహాలక్ష్మి తహసీల్దార్ రమాదేవి డాక్టర్ విజ్ఞ్య లు ఘనంగా సన్మానం తోటి మహిళలకు ఘనంగా సన్మానించారు. ఎంపిపి ఆలేఖ్య ఎంపీడీఓ కె మహాలక్ష్మి డాక్టర్ విజ్ఞ్య తహసీల్దార్ రమాదేవి మాట్లాడుతూ మహిళలు ఏ రంగంలో తక్కువ కాదని మన మండలం లోని మహిళ అధికారులు ఎక్కువ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గౌరవ సలహాదారు లక్కినేని వినీల్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగల వెంకటరావు మండల కార్యదర్శి భూక్య ప్రసాద్ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మందడపు అశోక్ కుమార్ ఎంపిటిసి ల సంఘం మండల అధ్యక్షుడు కనగల సురేష్ బాబు నిలాద్రి స్వర స్వామి ఆలయ డైరెక్టర్ వంగా సురేష్ చిన్న పండు చింతనిప్పు సత్యం ఎంపిటిసిలు సర్పంచ్ లు ప్రజా ప్రతినిధులు గ్రామ పంచాయితీ కార్యదర్స్ లు వి రావు ఆదినారాయణ ఎన్ వి నరసింహ రావు చక్రవర్తి ఇందిర సౌజన్య భావన హరిత శిరీష అరుణ అంగన్వాడీ టీచర్లు ఆశావర్కర్లు గ్రామ పంచాయితీ కార్యదర్శు పాల్గొన్నారు.

## సమాజ రుగ్మతలకు ఏకైక ఔషధం స్త్రీ

**– ప్రముఖ రచయిత్రి, విమర్శకురాలు జూపాక సుభద్ర స్పష్టీకరణ..**

**ఖమ్మం, మార్చి 8 (మనం న్యూస్) :** కుల,మత,వర్గ,జాతుల పేరిట అమానుష, అమానవీయ కట్టుబాట్లతో స్త్రీని బంధించి వికట్టహాసం చేస్తున్న దురహంకారుల వికృత క్రీడకు చరమ గీతం పాడాల్సిన అవసరం ఉందని ఆ బాధ్యత నేటి ఆధునిక యువత స్వీకరించాలని ప్రముఖ రచయిత్రి, విమర్శకురాలు జూపాక.సుభద్ర పిలుపునిచ్చారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాషువా సాహిత్య వేదిక, మహిళా సాధికారతా విభాగం,పూర్వ విద్యార్థులు ,ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ ప్రిన్సిపాల్ డాక్టర్ గుత్తా పద్మావతి అధ్యక్షతన బుదవారం జరిగింది.. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుభద్ర ప్రసంగిస్తూ సమాజం స్త్రీలకు విసురుతున్న సవాళ్ళకు ఈ తరం యువతులు సమాధానం కావాలని అప్పుడే భిన్న రూపాలలో జరుగుతున్న దాడులు ఆగుతాయని అప్పటివరకు ఈ మహిళా దినోత్సవాలకు అర్థం పరమార్థం లేదని జూపాక.సుభద్ర స్పష్టం చేశారు. అధ్యక్షోపన్యాసం చేసిన ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ కళాశాల జీవితం నుండే సమాజ చిత్ర ముఖాన్ని అర్థం చేసుకోవాలని మధ్యతరగతి మహిళలు తమ సమస్యలను వినే వారి కోసం ఎదురు చూస్తున్నారు వారి సమస్యలే వస్తువులుగా కవులు రచయితలు కలం కదపాలని కోరారు.లింగ వివక్షత లేకుండా సమాన ప్రాధాన్యత తో తల్లిదండ్రులు పెంచాలని అప్పుడు మాత్రమే సమ సమాజ నిర్మాణం జరుగుతుందని డాక్టర్.పద్మావతి అభిప్రాయపడ్డారు.ఈ



కార్యక్రమంలో ప్రముఖ కవయిత్రులు ,రచయిత్రులు, సామాజిక కార్యకర్తలు వురిమళ్ళ.సునంద, గాజుల భారతి, పారుపల్లి.ఝాన్సీ, తోట.సుభాషిణి, కన్నోజు.ఫణిమాధవి, జూపూడి.జిగీష, తాళ్ళూరి.రాధ, పాలపర్తి.హవీలా, వనం.తేజస్వీ, బండి.ఉష, మద్దినేని.జ్యోతి, యలగందుల.సుచరిత, లక్ష్మి మామిళ్ళపల్లి, జయశ్రీ.మువ్వా, నవజీవన ప్రియ,డాక్టర్.విద్యా ప్రవీణ,పోట్ల కృష్ణవేణి,డాక్టర్. మార్జియానా ,ప్రముఖ కవులు సాహితీ వేత్తలు మువ్వా శ్రీనివాసరావు, అట్లూరి.వెంకటరమణ, పగిడిపల్లి.వెంకటేశ్వర్లు కళాశాల అధ్యపక,అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థినులు పాల్గొన్నారు..అనంతరం కవయిత్రులు,రచయిత్రులు,సామాజిక కార్యకర్తలను కళాశాల తరపున ఘనంగా సన్మానించారు..

## మనువాదంపై మహిళలు తిరగబడాలి

**– సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి కె.సత్య**

**పాల్వంచ టౌన్, మార్చి 8 (మనం న్యూస్) :** నేడు మహిళ లపై రోజు రోజుకి ఆకృత్యాలు పెరుగుతున్న యని,దీనికి బీజేపీ అనుసరిస్తున్న మహిళ వ్యతిరేక విధానాలె కారణమని – సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి కె.సత్య అన్నారు .మనువాద పద్ధతులు సమాజం పై,ప్రత్యేకంగా మహిళలను టార్గెట్ చేస్తూ.బానిసల్లా ఉండాలని చెబుతున్న పాలకుల విధానల పై ప్రతి మహిళ తిరగబడాలని కె.సత్య పిలుపునిచ్చారు. పాల్వంచ పట్టణంలో పలు ప్రాంతాలలో సీఐటుయు అద్వర్యంలో మహిళ దినోత్సవ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ మహిళ రాజకీయ,సామాజిక,ఆర్థిక విషయాలపై పోరాటం చేస్తూ ఉందని అనారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారిక ఎక్కడా లేకుండా మహిళలని చిన్నచూపు చూస్తున్న పరిస్థితి విధానాలను అవలంబిస్తున్నాయన్నరు. మహిళలకు స్వేచ్ఛ,స్వతంత్రం ఎక్కడ వచ్చిందని ప్రశ్నించారు.ప్రతి మహిళా ఒక రాజకీయ వేత్త



కావాలని,అలాగే ప్రతి మహిళ సాధికారిథ పెంపొందించే విధంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కమిటీ సభ్యులు పి. వెంకటరమణ,అంగన్వాడీ టీచర్స్ ఏ లక్ష్మి జానమ్మ మిడ్డేమిల్స్ యు.ధనలక్ష్మి జి.కుమారి,జి సుజాత,జి స్వరూప,పి కృష్ణవేణి,ఎం.లీల డి అనసూర్య,డి సువార్త, వై రంజిత,జి కనకమ్మ,డి జానకమ్మ తదితరుల పాల్గొన్నారు.

# గుండెపోటుతో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నేత రాయల నాగేశ్వరావు మృతి



**తిరుమలాయపాలెం, మార్చి 8 (మనం న్యూస్) :** సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా సీనియర్ నాయకులు, పిండి ప్రోలు గ్రామ సర్పంచ్ కామ్రేడ్ రాయల నాగేశ్వరరావు 74 సంవత్సరాలు గురువారం గుండెపోటుతో చనిపోయారు. ఆయన కి సిపిఐ ఎం ఎల్ ప్రజాపంథా రాష్ట్ర,జిల్లా, డివిజన్, మండల కమిటీలు,వివిధ గ్రామాల ప్రజలు కన్నీటి జోహార్లు అర్పించారు. పిండిప్రోలు గ్రామ సర్పంచ్ గా నాలుగు పర్యాయాలు చేశారు. ఒకసారి ఎంపీటీసీగా ఎన్నికయ్యారు. 1973 నుండి పార్టీ కార్యకర్తగా పని చేస్తూ ప్రజా మన్న నలు పొందిన నాయకుడుగా ఎదిగాడు. నిత్యం ప్రజలతో కలిసి మెలిసి ఉండేనాయకులు.ప్రజా నాయకుడు. కామ్రేడ్ రాయల నాగేశ్వరరావు పిండిప్రోలు రాయల గోపాలకృష్ణయ్య గార్ల మూడవ కుమారుడు. వీరి కుటుంబంలోని రాయల వెంకట నారాయణ,వీరి తండ్రి రాయల గోపాలకృష్ణయ్య తెలంగాణ సాయుధ రైతాంగపోరాట యోధులు. పిం డిప్రోలు ప్రాంత ఉద్యమ విస్తరణకు ఇతోదికంగా కృషి చేసిన వారు . ప్రజాగెరిల్ల దళాలలో పనిచేసినవారు. రాయల నాగేశ్వరరావు రెండవ అన్న రాయల సుభాష్ చంద్రబోస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి ఏడు సంవత్సరాల క్రితం అమరుడైనాడు. రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)స్ఫూర్తితో కామ్రేడ్ రాయల నాగేశ్వరరావు తన హెచ్ ఎస్ సి చదువు తర్వాత విప్లవ రాజకీయాల వైపు ఆకర్శితుడై గ్రామాన్ని పరిసర గ్రామాలను పార్టీ వెనుక నిలపెట్టడంలో అచంచల కృషి చేశాడు. మరణ వార్త తెలిసిన వెంటనే సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు,రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్, సర్పంచ్ల సంఘం నాయకులు పుసులూరి నరేందర్, కమ్మ కోమటి నాగేశ్వరరావు,సిహెచ్ శిరోమణి, టీ ఝాన్సీ లక్ష్మి,సి వై పుల్లయ్య,జీ రామయ్య, రాయల రవికుమార్ పులుగుజ్జు వెంకటస్వామి, ఎస్ వెంకటేశ్వర్లు, ఆరేంపుల వెంకన్న, కూసు అప్పారావు,నామ అప్పారావు, రాయిండ్ల చిరంజీవి, రాయ్ తదితరులు హాజరైన నివాళులర్పించారు నామ కృష్ణయ్య( గ్రానైట్ అధిపతి )తుళ్లూరి కోటేశ్వరరావు తదితరులు నివాళులర్పించారు.

# టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా చైతన్య సదస్సు




**మధిర, మార్చి 8 (మనం న్యూస్):** మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రతి ఒక్క మహిళ మహిళాభివృద్ధి కోసం కృషి చేయాలని ఎస్ యు టి ఎఫ్ ఖమ్మం జిల్లా మహిళా సబ్ కమిటీ సభ్యురాలు ఎం కస్తూరిబాయి పిలుపునిచ్చారు.బుధవారం రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మధిర డివిజన్ కార్యాలయంలో మహిళా సబ్ కమిటీ సభ్యులు జిబిఎంఎస్ రాణి అధ్యక్షతన జరిగిన మహిళా చైతన్య సదస్సు లో ఆమె మాట్లాడుతూ.పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో విజయం సాధిస్తున్నప్పటికీ... సమాజంలో స్త్రీ స్వేచ్ఛకు పురోభివృద్ధికి అనేక ఆటంకాలు కలుగుతున్నాయని.. ముఖ్యంగా బాలికలు' స్త్రీలపై జరుగుతున్నటువంటి అత్యాచారాలను ప్రభుత్వం నిరోధించాలని... దోషులను కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళలకు 33ట% రిజర్వేషన్లను కల్పించి అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ మధిర డివిజన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహిళా చైతన్య సదస్సుకు మధిర మండల పరిషత్ అధ్యక్షులు మెండెం లలిత, మున్సిపాలిటీ చైర్ పర్సన్ యం. లత, వైస్ చైర్మన్ విద్యాలత మరియు మునిసిపాలిటీ కమిషనర్ రమాదేవి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందించారు. ఈ మహిళా చైతన్య సదస్సులో కళావతి, కాజా సునీత, సి.హెచ్. సునీత, సుజాత, కవిత, హేమలత, హేమమాలిని, హైమవతి, విజయశ్రీ, హసీనా బేగం, సంధ్యా రాణి, లక్ష్మి, చేడే రాణి, కృష్ణవేణి, విజయ లక్ష్మి, శాంతకుమారితదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కుటుంబమే టార్గెట్‌గా బీజేపీ బ్లాక్‌మెయిల్

## – కవితకు నోటీసులు పంపడం వెనుక బీజేపీ పన్నాగం

## –– పత్రికా ప్రకటనలో ఎంపీ (రాజ్యసభ సభ్యులు) వద్దిరాజు రవిచంద ఫైర్



**ఖమ్మం, మార్చి 8 (మనం బ్యూరో) :** కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం టార్గెట్గా బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తెరలేపిందనీ, ఒక్క మాటలో చెప్పాలంటే దేశంలోని విపక్ష పార్టీలను కనుమరుగు చేసేందుకు కుట్రలకు పాల్పడుతోందని ఎంపీ(రాజ్యసభ సభ్యులు) వద్దిరాజు రవిచంద్ర దుయ్యబట్టారు. సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట కవితకు ఈడీ నోటీసులు జారీ చేసిన వైనాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కేసీఆర్ నేతృత్వంలో టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్గా అవతరించి దేశ వ్యాప్తంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ఎలాగైనా సీఎం కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేసి ఇరుకున పెట్టాలన్న దురాశతోనే సీబీఐ, ఈడీ, ఐటీ వంటి దర్యాప్తు సంస్థలను ఉసిగొలుపుతున్నారని విమర్శించారు. మోదీ ప్రభుత్వం కారణంగా దర్యాప్తు సంస్థలపై ప్రజలకు పూర్తిగా నమ్మకం పోయిందని విమర్శించారు. ఒక వైపు తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి నూకల చెల్లిపోయి, ప్రజలెవరూ పట్టించుకోని పరిస్థితుల్లో బీఆర్ఎస్కు రాష్ట్రంలోనూ, దేశవ్యాప్తంగా వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేని బీజేపీ కవితమ్మకు నోటీసులు అందించి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తెరలేపిందన్నారు. రైతులు, మహిళలు, యువత, వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారికి సబ్బండ వర్గాలకు సమున్నత సంక్షేమ పథకాలు అమలుచేసి దేశంలోనే అద్భుతమైన ప్రగతి సాధిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సాధ్యమైనంత మేరకు ఇబ్బందులు పెట్టి బీఆర్ఎస్ పార్టీవైపు మళ్లేలా కుట్రలు పన్నుతోందన్నారు. బీజేపీ విధానాలను ప్రశ్నించేవారిపైనా, వారితో కలిసి రాని ప్రతిపక్ష నాయకులపైనా, బీజేపీ అంటే గిట్టనివారిపై కేసులు మోపుతూ మానసికంగా వేధించాలని చూస్తోందన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో కవితకు నోటీసులు ఇచ్చినంత మాత్రన బీఆర్ఎస్ భయపడిపోదన్నారు. 2014 నుంచి సీబీఐ దాడులు ఎదుర్కొన్న సుమారు 124 మంది రాజకీయ నాయకుల్లో 118 మంది విపక్ష పార్టీల నేతలు, వారి కుటుంబ సభ్యులే ఉన్నారంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విపక్షాలపై ఏ విధంగా పగ తీర్చుకుంటున్నదో దీన్నిబట్టే అర్థమవుతున్నదని అన్నారు. ఇందుకు గాను తాజాగా ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా ఉదంతాన్నే ఉదాహరణ అని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. గత ఎనిమిదేండ్లుగా ప్రజా సంపదను కార్పొరేట్ల యాజమాన్యాలకు అప్పజెప్తూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం దేశాన్ని లూటీ చేస్తున్నది. దీంతో దేశ ప్రజలు ప్రధాని మోదీ పాలనపై విసిగివేసారిపోయారని అన్నారు. ఆదాని వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకే నోటీసుల అంశం తెరమీదకు తెచ్చి, ఆప్, బీఆర్ఎస్ టార్గెట్గా బీజేపీ కుట్రలకు తెగబడుతోందని ఎంపీ(రాజ్యసభ సభ్యులు) వద్దిరాజు రవిచంద్ర ఆరోపించారు.

# మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ రుణాలు



**మధిర, మార్చి 8 (మనం న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా తెలంగాణ ప్రభుత్వం బుదవారం రాష్ట్ర మొత్తం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగింది. అందు లో భాగముగా మధిర మున్సిపాలిటీ లోని 461 సంఘాలకు 2018-19 మరియు 2019-20 సంవత్సరాలకు సంబందించిన మూడు కోట్ల ఎనభై ఆరు లక్షల నలభై ఐదు వేల ఐదు వందల ఇరవై ఎనిమిది రూపాయల (3,86,45,528/-) వడ్డీ రాయితీని మహిళా సంఘాల లకు మంజూరీ చేయడం జరిగింది. ఈ సందర్భముగా మధిర మున్సిపాలిటీ కమీషనర్ అంబటి రమాదేవి, చైర్ పర్సన్ మొండితోక లత మరియు వార్డు కౌన్సిలర్ ల చేతుల మీదుగా చెక్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత, వార్డ్ కౌన్సిలర్ లు, మెప్మా టి యం సి మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని విక్రమార్కకి సత్కారం



**మధిర, మార్చి 8 (మనం న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవా సందర్భంగా మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ ఆధ్వర్యంలో మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్కకి పుష్పగుచ్ఛం శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అద్దంకి రవి మాట్లాడుతూ తల్లిగా ఒక భార్యగా సమాజ సేవకురాలిగా భర్త రాజకీయాల్లో సగభాగం పంచుకొని కార్యకర్తలకు అండగా ఉంటూ ఎ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందడుగు వేసే నందిని విక్రమార్క రాజకీయంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆమె నిండు ఆయురారోగ్యాలతో దేవుని దయతో వర్ధిల్లాలని కొని అడిగారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావ వేణు,పట్టణ కాంగ్రెస్స్ అధ్యక్షులు మిరియాల వెంకటరమణా గుప్తా, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి, కౌన్సిలర్లు కోణాధని కుమార్ సుచరిత, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ రంగా హనుమంతరావు, దుంప వెంకటేశ్వర రెడ్డి, పారుపల్లి విజయ్, పులి బండ్ల చిట్టిబాబు,దారా బాలరాజు, మైలవరపు చక్రీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ నందు మహిళా దినోత్సవ వేడుకలు



**మధిర, మార్చి 8 (మనం న్యూస్):**అంతర్జాతీయ మహిళా దినోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మధిర మండల పరిధిలోని ఆత్కూర్ శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులు మహిళా టీచర్స్ కు ఘనంగా స్వాగతం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఉమెన్స్ డే అనే ఆకృతిలో కూర్చుని మహిళా టీచర్లను స్వాగతించిన తర్వాత మహిళా టీచర్లకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి స్కూలు కరస్పాండెంట్ బి. అంజన్ బాబు, మరియు ప్రిన్సిపల్ బి. శ్రీనివాసరావు మరియు డైరెక్టర్ చందు మరియు వెంకటనారాయణ ఆధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షుడుగా ఆకుల శివ



**అన్నపురెడ్డిపల్లి, మార్చి 8 (మనం న్యూస్) :** మండలంలోని అబ్బుగూడెం గ్రామానికి చెందిన ఆకుల శివను మండల బీసీ సంఘం అధ్యక్షునిగా బుధవారం జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు మాడిశెట్టి శ్రీనివాస్ నియమించారు . నాపై నమ్మకం ఉంచి మండల జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదుమూరు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీసీలను అన్ని రంగాల్లో ముందుండి నడిపించేలా, రాజకీయంగా ముందుండేలా, బీసీలకు రిజర్వేషన్లు పెంచేలా పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**తిరుమలాయపాలెం, మార్చి 8 (మనం న్యూస్)** : పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ శ్రీ ఎస్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఈ కళాశాలలో పనిచేస్తున్న గెస్ట్ అధ్యాపకులైన శ్రీమతి రాయల కీర్తి ,ఎస్.కె గౌసియా లను శాలువాలతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల సివిక్స్ అధ్యాపకులు శ్రీ ఎం శ్రీనివాసరావు ఎన్ ఎస్ ఎస్ పి ఓ బి రామయ్య వోకేషనల్ అధ్యాపకులు శ్రీ జీ కే మౌళి గారు పి నారాయణ రావు గారు తదితరులు ప్రసంగించారు అనంతరం సన్మాన గ్రహీతలు స్త్రీల యొక్క సాధికారిక అనే అంశం మీద ప్రసంగించడం జరిగింది

## ఫోర్జరీ కేసు కొట్టివేత

**భద్రాచలం, మార్చి 8 (మనం న్యూస్ )** : సంచలనం సృష్టించిన దుమ్ముగూడెం తాసిల్దార్ సంతకం ఫోర్జరీ చేసి కుల ధృవీకరణ మరియు ఆదాయపు సర్టిఫికెట్స్ తీసుకున్నారనే ఆరోపణలపై 2012 సం.లో దుమ్ముగూడెం మండలానికి చెందిన ముగ్గురు వ్యక్తులపై నమోదైన కేసును ,సుధీర్ఘ విచారణ అనంతరం సాక్ష్యాధారాలు పరిశీలించి, కేసు పూర్వాపరాలు విచారించి, భద్రాచలం జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.నీలిమ నిందితులపై నమోదైన కేసు కొట్టివేస్తూ ముగ్గురు నిందితులను నిర్దోషులుగా తీర్పు చెప్పారు.నిందితుల తరపున డిఫెన్స్ న్యాయవాది పామరాజు తిరుమలరావు వాదించారు.

## సర్వజ్ఞలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**ఖమ్మం, మార్చి 8 (మనం న్యూస్)**: స్థానికంగా వి.డి.ఓస్ కాలనీ, సర్వజ్ఞ పాఠశాలలో బుధవారంనాడు అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ అనురాధ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతు ప్రపంచవ్యాప్తంగా మహిళల హక్కులను కాపాడటం కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారన్నరు. చరిత్రక రోజుల నుంచి మహిళలు తమ హక్కుల కోసం పోరాడుతున్నారన్నారు. వాటికోసం ఎన్నో చట్టాలు వచ్చాయని వివిధ చట్టాల గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు మహిళాదినోత్వంకు సంబంధించిన పలు ప్రదర్శనలు చేశారు. పలు విద్యార్ధుల మాతృముర్తులుకూడా ఈ కార్యక్రమంలో పాల్గొని వారి ఆట పాటలతో విద్యార్ధులను అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరక్టర్ నీలిమా మాట్లాడుతు ప్రతి సంవత్సరం మార్చి 8వ తారీఖున అంతర్జాతీయ మహిళా దినోత్వవంగా జరుపుకుంటూ ఉన్నాం. ఇది మహిళల, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ విజయాలు గుర్తుచేసుకున రోజు అని రోజువారి జీవితంలో మరియు వృత్తిపరమైన వాతావరణంలో వారు ఎదర్కొంటున్న సమస్యలను ఎత్తి చూపడానికి మహిళలకు ప్రత్యేకంగా ఇవ్వబడ్డ ఒక అవకాశం మహిళా దినోత్సవం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ నీలిమ, ఆర్.వి.నాగేంద్రకుమార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్ధులు పరిపాలన, భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నారుగూడెం సర్పంచ్ మమత ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం..



**తల్లాడ, మార్చి 8 (మనం న్యూస్)**: మండలంలోని అన్నారు గూడెం గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత ఆధ్వర్యంలో బుధవారం మహిళ దినోత్సవాన్ని పంచాయతీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో రవీంద్రారెడ్డి, ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి హాజరై గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమతను శాలువాలతో సన్మానించారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన సర్పంచ్ సేవలను పలువురు కొనియాడారు. అదేవిధంగా హెచ్ఎం సరోజిని, ఎంపీటీసీ గోవిందు విజయమ్మ, ఉప సర్పంచ్ గోవిందు భాగ్యమ్మ, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పి.వేణు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**సర్పంచ్ మారెళ్ళ మమతకు సన్మానం..**

అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవ సందర్భంగా గ్రామ సర్పంచ్ మార్రేళ్ల మమతను స్కూల్ యాజమాన్యం శాలువాలతో సత్కరించారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం రమేష్, ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు, విద్యార్ధులు పాల్గొన్నారు.

### సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో

# ఘనంగా మహిళా దినోత్సవం




**సత్తుపల్లి టౌన్, మార్చి 8 (మనం న్యూస్)**: మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో బిటెక్ అన్ని బ్రాంచీలు, డిప్లొమా, ఎంబీఏ విద్యార్థునులు , మహిళాసాధికారత సంస్థ సంయుక్తాద్వార్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాని పురస్కరించుకొని విద్యార్థునులు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరు అయిన డాక్టర్ పి.వసుమతిదేవి బుధవారం పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి స్వాగతోపన్యాసం చేయటం జరిగింది. డాక్టర్ పి.వసుమతిదేవి మాట్లాడుతూ నిజానికి చదువుల్లో,ఆటల్లో,తెలివితేటల్లో,దేశరక్షణలో,ఆధునిక టెక్నాలజీలో అందరితో పోటీ పడే ఆడపిల్లలు ఈరోజు లోకంలో ఎదురైయ్యే సమస్యల గురించి తెలుసుకోవాలన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాని పురస్కరించుకొని కళాశాల విద్యార్థులకు 01)ఫోక్, క్లాసికల్ డాన్స్ 02)స్కిట్స్ 03)పవర్ పాయింట్ ప్రెజెంటేయిన్ 4)హెయిర్ స్టైల్స్, ర్యాంప్ వాక్ సాంస్కృతిక కార్యక్రమాలల్లో పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల మహిళాసాధికారత సంస్థ భాద్యులు శ్రీమతి దోసపాటి.శ్రీదేవి సెక్రటరీ మాట్లాడుతూ నేటి మహిళలు అన్నీరంగాల్లో రాణిస్తున్నారని సమాజ అభ్యున్నతికి మహిళల తోడ్పాటు ఎంతో అవసరమని మహిళా చదువు సమాజానికి ముఖ్యమని, విద్యా వికాసానికి, తల్లీ పాత్రకు చాలా ప్రాధాన్యత ఉందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాని పురస్కరించుకొని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నేటి మహిళలకు విద్య,ఉపాధి మొదలగు అన్నిరంగాల్లో సమానావకాశాలు ద్వారా దేశం ఆర్థికాభివృద్ధి జరుగుతుందని అన్నింటిలో సమానత్వం కల్పించాలని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ , మహిళాసాధికారతసంస్థ చైర్పర్సన్ డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి మాట్లాడుతూ భారతీయ సమాజంలో స్త్రీ పాత్ర చాలా గొప్పది.సామాన్య కుటుంబాన్ని

## సిపిఐ నేత రాంప్రసాద్‌పై మావోయిస్టు పార్టీ ప్రకటనను ఖండిస్తున్నాం : సాబీర్‌పాషా



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 8 (మనం ప్రతినిధి)** : భద్రాచలం ప్రాంతంలో వేలాది ఎకరాల సాగుభూములు, పదుల సంఖ్యలో కాలనీలను నిర్మించి పేదలకు భూమి హక్కును సాధించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని, వాస్తవాలను మావోయిస్టు పార్టీ తెలుసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో బుధవారం జరిగిన పార్టీ ముఖ్యనేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా సహాయ కార్యదర్శి రావులపల్లి రాంప్రసాద్ పై కొంతమంది ఇచ్చిన తప్పుడు సమాచారంతో మావోయిస్టు పార్టీ ప్రకటన చేయడాన్ని సిపిఐ జిల్లా కమిటి తీవ్రంగా ఖండిస్తుందని ఆయన తెలిపారు. భద్రాచలం పట్టణంలో కొన్ని పట్టా భూముల్లో కొన్ని సంఘాల పేరుతో గుడిసెలు వేసుకున్నారని, హైకోర్టు ఉత్తర్వులతో గుడిసెలు ఖాళీ చేయిస్తే దానికి రాంప్రసాద్ గాని, సిపిఐ గాని భాద్యత కాదని ఆయన పేర్కొన్నారు. గత 35 ఏండ్లుగా కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా అనేక ఉద్యమాల్లో, భూపోరాటాల్లో పాల్గొన్న రావులపల్లి రాంప్రసాద్ పేదలకు భూ పంపిణి చేశారేతప్ప ఎక్కడా తన వ్యక్తిగతం కోసం భూములు ఆక్రమించలేదన్నారు. తన తాత తండ్రి నుంచి ఆయన కుటుంబానికి నర్సాపురం గ్రామంలో వారి నాన్నగారి నుంచి వారసత్వంగా వచ్చిన పది ఎకరాల వ్యవసాయ సాగుభూమి తప్ప మరెక్కడా సెంటు జాగ కూడా లేదని ఆయన తెలిపారు. మావోయిస్టు పార్టీకి తప్పుడు సమాచారం ఇచ్చిన సంఘాల నాయకులు రాంప్రసాద్ ఆక్రమించిన భూములు ఎక్కడ ఉన్నాయో చూపెడితే ఆయన నాయకత్వంలోనే ఆ భూములను పేదలకు పంచుతామని స్పష్టం చేశారు. నిరంతరం గిరిజన, పేదలకోసం, పోడు భూముల పరిరక్షణకోసం అనేక నిర్భందాలను ఎదుర్కొని, కలుషిత రాజకీయాలను ఎదుర్కొంటూ వారి కుటుంబం గత ఆరు దశాబ్దాల నుంచి ఎర్ర జెండా నాయకత్వంలో పనిచేస్తున్న విషయాన్ని మావోయిస్టు పార్టీ నాయకత్వం తెలుసుకోవాలన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుత్తుల సత్యనారాయణ, నరాటి ప్రసాద్, వై.శ్రీనివాసరెడ్డి, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి ఉద్యమాలతోనే మహిళా చట్టాలు, హక్కులు కాపాడుకోవాలి

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా**

**– ఎన్ఎఫ్ఎడబ్ల్యూ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం**



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 8 (మనం ప్రతినిధి)** : సమిష్టి ఉద్యమాలతోనే మహిళలకు, మహిళా చట్టాలు, హక్కులకు పరిరక్షణ అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, భారత జాతీయ మహిళా సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి అన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం శేషగిరిభవన్లో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి సమాఖ్య జెండాను ఆవిష్కరించిన అనంతరం కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన మహిళా సదస్సులో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి చేసింది శూన్యమన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అసమానతలను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. బ్రూణ హత్యలు, ఆడపిల్లల అమ్మకాలు, హింస, వివక్షత వంటి దుశ్చర్యలను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాజంలోస్త్రీకి సంపూర్ణ గౌరవం దక్కినపుడు, చట్టాలను పకడ్బందీగా అమలు చేసినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని, ఆదిశగా ప్రభుత్వాల చర్యలు చేట్టాలని లేనిపక్షంలో మహిళల ఆగ్రహాన్ని చవిచూడకతప్పదని హెచ్చరించారు. అనంతరం శ్రామిక మహిళలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎల్. సుగుణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎం.ధనలక్ష్మి, కె.రత్నకుమారి, ఎం.నిర్మల, జి.సునిత, పి.ధనలక్ష్మి, ఎ.కె.షాహీన్, ఎం.విజయలక్ష్మి, ఎస్.విజయలక్ష్మి, పి. భాగ్య, జ్యోతి, పి.భూలక్ష్మి, షమీమ్, పద్మావతి, సుభద్ర, మున్ని, లావణ్య తదితరులు పాల్గొన్నారు.